
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 15 | హైదరాబాద్ | శనివారం 05 అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-



## కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు

# గ్రీన్ సిగ్నల్

- అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అనుమతి
- క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా క్రీడా విధానం
- క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ
- యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్ల ఏర్పాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

**మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనుమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

2

## అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని

# గగ్గోలు పెడుతున్నరు

- మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదు
- మూసీ పేరుతో జైకా నుంచి కేటీఆర్ వెయ్యి కోట్లు రుణం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



## ఎంఎస్‌పీ ధరకు అదనంగా

# రూ.500 బోనస్ ఇవ్వాలి

- సోయాకు ప్రభుత్వమే బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):**



ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయా పంటను ఎంఎస్‌పీ ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి పంటను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో మంత్రుల రివ్యూ మీటింగ్ ఉన్న విషయాన్ని ఈ రోజే తెలపడంతో మీటింగ్ వెళ్లలేని పరిస్థితి కల్పించారన్నారు. దీంతో సోయా కొనుగోలు పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అనుకున్న డిమాండ్ లను మీడియా ద్వారా ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వమే సోయా పంట కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలన్న తన డిమాండ్‌ను గుర్తు చేశారు. తదనంతరం ప్రభుత్వం మొక్కుబడిగా మాత్రమే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తే ప్రభుత్వం ఎకరానికి 6 క్వింటాళ్ల మట్టుకు మాత్రమే తీసుకుంటామంటుంది. మిగతా పంటను అమ్ముకోవాలంటే రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారుల చుట్టూ తిరిగి క్వింటాలుకు 4,300 రూపాయలకే అమ్ముకోవాలా? అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో 1,30,000 ఎకరాలలో సోయా పంట పండుతుంది (కామారెడ్డి 90 వేలు,నిజమాబాద్ 40 వేలు ఎకరాలు) మీడియా ద్వారా ప్రభుత్వానికి, జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులకు డిమాండ్ చేస్తున్న ..ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయాపంటను కొనుగోలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ధర కంటే అదనంగా 500 బోనస్ ఇచ్చి క్వింటాలుకు 5,392 రూపాయలు చెల్లించాలి. లేదంటే రైతుల పక్షాన పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో మహిళలకు

# కరువైన భద్రత



2 లో

**హెచ్చరించినా నిర్లక్ష్యం వీడని కాంగ్రెస్ సర్కార్**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో బాలికలు, మహిళలకు భద్రత కరువైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడటం లేదని ఆగ్రహం వ్యక్తంచేరు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యాచార ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళలకు భద్రత లేదని తేటతెల్లమయిందంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు భద్రత కరువైంది. భద్రత కల్పించవలసిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది.

## ఆర్థికంగా వెనుక బడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

**ఉద్యోగశిక్షణతోపాటు**

**ప్రతినెల రూ.5000 ఆర్థికసాయం**

**కీలక నిర్ణయం దిశగా**

**కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,అక్టోబర్4(తెలంగాణ వీణ):**

కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల కోసం కొత్త పథకం ప్రారంభించింది. పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పేరుతో ప్రతినెలా నిరుద్యోగులకు రూ.5000 ఆర్థిక సాయం అందించనుంది. కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ పథకం కింద నిరుద్యోగులకు కంపెనీలలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. దేశంలో నిరుద్యో సమస్యకు పరిష్కరించే

2



## సీఎం బండారం మరోసారి

# బట్టబయలైంది

**100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే**

* 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు * రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు * రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు * బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

# ఇజ్రాయిల్ ఎప్పటికీ గెలవలేదు

## సుప్రీంలీడర్ ఖమేనీ కీలక వ్యాఖ్యలు

**ఇజ్రాయిల్,అక్టోబర్4(తెలంగాణ వీణ):**

హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం, ఇజ్రాయిల్‌పై ఇరాన్ 200కి పైగా బాలిస్టిక్ క్షిపణి దాడుల తర్వాత తొలిసారి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఉపన్యసించారు. "మేము మా శత్రువులను ఓడిస్తాము" అని ఖమేనీ ఇరాన్ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. శుక్రవారం తన ఉపన్యాసంలో ఇజ్రాయిల్‌కి వ్యతిరేఖంగా పాలస్తీనియన్లకు, లెబనీస్ ప్రజలకు మద్దతు తెలిపారు. తమ శత్రువులను ఓడించాలని ప్రతిజ్ఞ చేశారు. టెహ్రాన్‌లోని ఒక మసీదు వద్ద వేలాది మంది మద్దతుదారులను ఉద్దేశించి ఖమేనీ మాట్లాడారు. ఇటీవల ఇజ్రాయిల్‌పై జరిగిన క్షిపణి దాడుల్ని "ప్రజాసేవ"గా అభివర్ణించారు. హమాస్ లేదా హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఎన్నటికీ విజయం సాధించలేదని, ఇరాన్ మీతో ఉందని అతను ప్రకటించాడు.ఇటీవల హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తర్వాత ఖమేనీ రహస్య ప్రాంతానికి వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. అతడి ప్రాణాలకు ఇజ్రాయిల్ నుంచి ప్రమాదం ఉందనే నివేదికల నేపథ్యంలో ఈ వార్తలు సంచలనంగా మారాయి. ఇదిలా ఉంటే, గత ఐదేళ్లలో తొలిసారిగా ఖమేనీ శుక్రవారం రోజు ఉపన్యసించారు. మంగళవారం ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ వార్నింగ్ ఇచ్చింది. ఖమేనీ తన ప్రసంగంలో హసన్ నస్రల్లాని కొనియాడారు. నస్రల్లా మనతో లేకున్నా, అతడి ఆత్మ, అతడి మార్గం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని చెప్పాడు. అతడి బలిదానం మరింత ప్రభావాన్ని పెంచుతుందని అన్నాడు.

Title Code : 12280

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## సురేఖ వ్యాఖ్యలు కాంగ్రెస్ ని ఇరకాటంలో

# పడేశాయా?

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నాగార్జున కుటుంబం, సమంతలపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నెటిజన్ల నుంచి ప్రముఖ నటీనటులంతా కొండా సురేఖ పై ఫైర్ అవుతున్నారు. ఇక ఇండస్ట్రీ వర్గాలు అయితే అనవసరంగా రాజకీయాల్లోకి ఎందుకు సినీ నటులను లాగుతున్నారు అంటూ భగ్గుమంటున్నాయి. రాజకీయ లబ్ధి కోసం ఎలాంటి సంబంధం లేని సినిమా వాళ్ల గురించి ప్రస్తావించి, వాళ్ళ పరువు ప్రతిష్టలను దిగజార్చడం కరెక్ట్ కాదనీ, తమ జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్నారు. అక్కినేని ఫ్యామిలీ పై ఆమె చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ సినీ సెలబ్రిటీలందరూ ట్వీట్స్ చేస్తుండగా, నాగార్జున మంత్రి సురేఖపై పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో నాగార్జునకు చుక్కెదురయింది. నాగార్జున వేసిన పిటిషన్ వాయిదా పడినట్టుగా తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి రాజకీయాలు చర్చకు దారితీశాయి. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీనంతటికి నిన్న మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలే. ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలతో ఇప్పుడు సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేక వినిపిస్తోంది. నాగచైతన్య–సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య–సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. నాగచైతన్య–సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య–సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. దాంతో ముందుగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీనటుడు నాగార్జున స్పందించారు. మీ పార్టీల వ్యక్తిగత అంశాల్లోకి, రాజకీయాల్లోకి తమను లాగొద్దని కోరారు. అలాగే.. తనపై చేసిన విమర్శలకు సమంత కూడా రియాక్ట్ అయ్యారు. తన విడాకుల అంశంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్లనే తాను విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, ఇద్దరం ఒప్పుకునే తాము విడాకులు పొందామని అన్నారు. అనంతరం నాగ చైతన్య కూడా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు. అయితే.. ఆయన సొంతంగా మెస్సేజ్ ఏం చేయనప్పటికీ.. నాగార్జున చేసిన మెస్సేజ్‌నే రీ ట్వీట్ చేశారు. ఇక.. నాగార్జున అమల కూడా చాలా సీరియస్ అయ్యారు. మంత్రిని మనిషివా.. పశువువా అనే కోణంలో సంభోదించారు. ఇలా.. ఒక్కొక్కరిగా నిన్నటి నుంచి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ నుంచి హీరోలు, నిర్మాతలు, ఇతర పెద్దలు స్పందిస్తూనే ఉన్నారు. చిరంజీవి, నాని కూడా సురేఖ వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇప్పుడు సురేఖ మాట్లాడిన తీరును విమర్శిస్తూ సినీ ఇండస్ట్రీ మొత్తం ఏకమైంది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు సైతం తనదైన స్టైల్‌లో స్పందించి వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు వినోదాన్ని పంచేందుకు కష్టపడుతున్న తమను రాజకీయాల్లోకి లాగి ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు. ఇక.. ఇప్పటికే హైడ్రా రగడతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇమేజీ కాస్త డ్యామేజీ అయింది. హైడ్రా వల్ల పేదలకు ఎవరికీ నష్టం లేదని ప్రభుత్వం చెప్పినప్పటికీ చాలా వరకు విమర్శలు ఆగలేదు. ముఖ్యంగా మూసీ నిర్వాసితుల నుంచి ఆ నిరసన మరింత ఎక్కువగా కనిపించింది. చివరకు పార్టీలను ఆశ్రయించి.. వారి మద్దతు కోరాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో గత మూడు రోజులుగా రాష్ట్రంలో హైడ్రా చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా మూసీ నిర్వాసితులను కలుస్తూ ప్రభుత్వం దుమ్మెత్తిపోస్తున్నారు. నిన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం బస్తీల్లో పర్యటించి వారికి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. హైడ్రా వివాదం ఇలా కొనసాగుతుండగానే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని మరింత ఇరకాటంలో పడేశాయి. ఆమె చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ పెద్దలు ఖండించగా.. తాజాగా ఆమెను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. మరి ఈ క్రమంలో ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. అయితే సమంతా–చై ఎందుకు విడాకులు తీసుకున్నారో నీకు చెప్పాలా ? అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ–1లో జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు.యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు. 405కోట్లతో ప్యాకేజీ–2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్–45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్–12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్–10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇక పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి. మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త క్రీడా విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు , ఏపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి , ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ గా తీర్చిదిద్దాలని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ తరహాలో నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలి. యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండాలన్నారు. ఈ యూనివర్సిటీలో క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో చేర్చాలని అన్నారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఓయూలోని వెలోడ్రోమ్ ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియంలు అన్నింటినీ ఒకే గొడుకు కిందకు తెచ్చి స్పోర్ట్ హబ్‌గా మార్చాలని అన్నారు,. తెలంగాణ భౌగోళిక పరిస్థితులతో పాటు ఇక్కడి యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి. శిక్షణకు దేశ విదేశాల్లో ఉన్న కోచ్‌లను రప్పించాలని ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు.

## రాష్ట్రంలో మహిళలకు

మొదటి పేజీ తరువాయి

# కరువైన భద్రత

ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడలేదు. ఫలితంగా ప్రతిరోజూ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట అత్యాచార ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. 9 నెలల కాంగ్రెస్ పాలనలో రెండు వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. గత ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. షీ టీమ్స్, సఖి భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి భద్రత కల్పించింది. కానీ ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళా భద్రత లేదని తేటతెల్లమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి శాంతి భద్రతల పర్యవేక్షణకు చర్యలు చేపట్టాలి. మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు'.

మొదటి పేజీ తరువాయి

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

2024 లో కేంద్ర బడ్జెట్ లో ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించింది. ఇండియాలోని టాప్ 500 కంపెనీలలో దేశంలోని 500 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కోటి మంది నిరుద్యోగులకు పథకం కింద ఒకసారి రూ.6000, ఆ తరువాత ప్రతినెలా రూ.5000 ఇంటర్న్‌షిప్ ని ఆర్థిక సాయంగా అందజేస్తామని వెల్లడించారు. ఈ పథకం దశల వారీగా అమలు జరుగుతుంది. మొదటి దశ రెండు సంవత్సరాలు, రెండో దశ మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రక్రియ, అర్హత పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రకారం.. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు యువతకు ఇంటర్న్‌షిప్ లోని 10 శాతాన్ని చెల్లిస్తాయి. కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్)లో భాగంగా కంపెనీలో ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. ఈ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ పొందాలనుకునే నిరుద్యోగులు ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లై చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఉద్యోగం పొందాలనుకునే వారి వయసు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. చదువు పూర్తి చేసినవారికి మాత్రమే ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలి. అయితే ఐఐఎం, ఐఐటి, ఐఐఎస్ఈఆర్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారికి ఈ పథకం వర్తించదు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసినవారు, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసినవారు ఈ పథకానికి అర్హులు. విద్యార్థులకు క్లాస్ రూమ్ చదువులతో పాటు కంపెనీలలో ప్రాక్టికల్ ఉద్యోగ అనుభవం ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా లభిస్తుంది. ఈ పథకం కోసం అక్టోబర్ రెండో వారంలో ప్రభుత్వం అన్ లైన్ పోర్టల్ ప్రారంభించబోతోంది. ఈ పథకంల ప్రభుత్వంతో ఒప్పందం ఉన్న కంపెనీలు ఈ ఆన్‌లైన్ పోర్టల్ లో ప్రత్యేకంగా డాష్ బోర్డ్ కేటాయిస్తాయి. అందులో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, కంపెనీ లొకేషన్, ఉద్యోగం కావాల్సిన విద్యార్హత, ఇంటర్న్‌షిప్ కు లభించే సదుపాయాలు.. ఇలా అన్ని వివరాలుంటాయి. పోర్టల్ అభ్యర్థుల తమ వివరాలు నమోదు చేస్తే.. అదే రెజ్యూమ్ కూడా తయారు చేస్తుంది. ఇంటర్న్‌షిప్ కు అన్ని అర్హతలు కలిగిన అభ్యర్థులు తమకు సూట్ అయ్యే ఏదైనా అయిదు కంపెనీలలో అప్లై చేసుకోవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7 వరకు ప్రభుత్వం అన్ని అప్లికేషన్లు పరిశీలించి తరువాత నవంబర్ 15 లోగా అభ్యర్థులకు వారి సెలెక్షన్ గురించి తెలియజేయబడుతోంది. డిసెంబర్ 2, 2024 నుంచి ఇంటర్న్‌షిప్ మొదలవుతుంది. మార్చి 2025 లోగా మొత్తం 1.25 లక్షల అభ్యర్థులకు ఇంటర్న్‌షిప్ అందుతుంది.

# హైడ్రాపై అఖిలపక్ష సమావేశ ఏర్పాటును స్వాగతిస్తున్నాం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

హైడ్రాపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అయితే అఖిలపక్ష సమావేశానికి పిలుస్తామని ముఖ్యమంత్రి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. హైడ్రాపై అఖిలపక్ష సమావేశం.. ముందే పెట్టి ఉంటే బుచ్చమ్మ చనిపోయేది కాదని తెలిపారు. నల్లచెరువులో బీఆర్ఎస్ నేతల ఆక్రమణలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చేసినవి ఆరోపణలు మాత్రమేనని.. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... నల్ల చెరువు చుట్టూ బీఆర్ఎస్ హయాంలో కట్ట కట్టామని తెలిపారు. రైతులు కోర్టుకు వెళ్లడంతో జీహెచ్ఎంసీ అధికారులు కట్టను తొలగించారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చెరువులు ఆక్రమిస్తే అధికారం కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల్లో ఉంది విచారణ చేసుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. కాజాకుంటలో ఇద్దరు జడ్జీలకు ఏపార్టీ నేతలు భూములు అమ్మారో సీఎం రేవంత్‌రెడ్డి విచారణ చేయించాలని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఒప్పించి వారి ఇళ్లను ఖాళీ చేయించాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మరిచిపోవద్దని అన్నారు. చెరువులు ఎవరు కబ్జా చేశారో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి బీజేపీ హైదరాబాద్ నగరానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# గగ్గోలు పెడుతున్నరు

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024" కు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు.మూసీ పేరుతో జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న కేటీఆర్, అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రాజకీయాలు తగదని ప్రతిపక్షాలకు సూచించారు.స్థిరమైన మౌలిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంటున్నామని, గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భవిష్యత్ సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నదని వివరించారు.హైదరాబాద్ దశ దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి, అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకున్నదని చెప్పిన మంత్రి, అందుకోసం ఎస్‌టీపీలు నిర్మించి మెరుగైన మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40 శాతం జనాభా నివసిస్తుందని, ఇది 2028 నాటికి 50 శాతం దాటే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా పట్టణ విస్తరణ, మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ మంత్రుల బృందమంతా కలిసి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్,ఎఫీషియంట్,ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా, ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వివరించారు కోమటిరెడ్డి.

# కొండా సురేఖను వదిలే ప్రసక్తి లేదు

## అక్కినేని అఖిల్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు నాగార్జున కొడుకు అక్కినేని అఖిల్. కొండా సురేఖ మాట్లాడిన మాటలు చాలా అసభ్యకరంగా, జుగుప్సాకరంగా, దారుణంగా ఉన్నాయి. మంత్రిగా, ప్రజా సేవకురాలిగా, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఆమె తన నైతిక బాధ్యతను మరచిపోయారు. ఆమె ప్రవర్తించిన తీరు సమాజానికి సిగ్గుచేటు, అలాగే క్షమించరానిది. ఆమె కారణంగా మేము అవమానింపడ్డాం. రాజకీయ యుద్ధంలో గెలవడానికి కొండా సురేఖ మాపై నిందలు వేసి మమ్మల్ని బలిపశువులను చేసింది. కుటుంబ సభ్యుడిగా, సినీ వర్గాల్లో సభ్యుడిగా నేను ఈ విషయంలో మౌనంగా ఉండను. ఇలాంటి వ్యక్తికి. మన సమాజంలో ఉండే హక్కు లేదు. ఆమెలాంటి వాళ్లకు ఇక్కడ చోటు లేదు. ఇది క్షమించరాని తప్పు. ఎట్టి పరిస్థితుల్లో ఈ విషయాన్ని వదిలిపెట్టేది లేదు' అని ఘాటుగా రియాక్ట్ అయ్యారు అఖిల్. కాగా అక్కినేని నాగార్జున ఫ్యామిలీ పై ఎంపీ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ లో కలకలం రేపాయి. సమంత నాగ చైతన్య విడాకుల వ్యవహారంపై సదరు మంత్రి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు నాగార్జునకు మద్దతుగా నిలిచారు. సమంత, ప్రకాశ్ రాజ్, చిరంజీవి, అమల, ఎన్‌టీఆర్, నాని, అల్లు అర్జున్, చిరంజీవి, నాగ చైతన్య, ఖుష్బూ, ఆర్జీవీ, రామ్ చరణ్, మహేశ్ బాబు కొండా సురేఖను గౌరవప్రదమైన స్తానంలో ఉన్నప్పుడు ఎలా ఉండాలో తెల్సుకోవాలని హెచ్చరించారు. కాగా నాగార్జున భార్య అక్కినేని అమల కాస్త ఘాటుగా రియాక్ట్ అయ్యారు, సదరు మంత్రిపై చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని సూచించారు.




తెలంగాణ వీణ

తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి

8328209811

# ఆకట్టుకున్న చిన్నారి తమోజ్ఞ వల్లి అభినయం

**తెలంగాణ వీణ,వర్గల్**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నృత్య కళా ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టు కుంటు న్నాయి. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన చిన్నారి సింగంశెట్టి తమోజ్ఞ వల్లి చేసిన నృత్య కళా ప్రదర్శన సభికులచే శెభాష్ అని పించింది. శ్రీమతి గొల్లపల్లి లలిత ధనలక్ష్మి (లలిత ఫైన్ ఆర్ట్స్) వద్ద శిక్షణ పొందిన ఆ చిన్నారి భరతనాట్యంలో వివిధ ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు పొంది పలువురు ప్రముఖులచే ప్రశంసలు అందుకుంది. కాగా వర్గల్ క్షేత్రం వద్ద హిందోళ రాగం ఆది తాళంలో మామతు శ్రీ సరస్వతి పాట ద్వారా తన విశేష అభినయాన్ని ప్రదర్శించి అమ్మవారి ఆశీస్సులు అందు కుంది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చిన్నారి తమోజ్ఞ వల్లిని అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.



# 21 ప్యాకేజీ వద్ద ఆందోళన

**తెలంగాణా వీణా హైదారాబాద్**

నిజామాబాద్ జిల్లా మోపాల మండలం లోని భైరాపూర్ 21 ప్యాకేజీ పంప్ హౌస్ సర్వే చేయడానికి వచ్చిన ఇరిగేషన్ అధికారులను ప్రజలు అడ్డుకున్నారు. తమకి ఎ టువంటి సమాచారం లేకుండా సర్వే ఎలా చేస్తారని మండిపడ్డారు. గతంలో ప్రతిపక్షంలో ఇప్పుడు ఎమ్మెల్యే అయినటువంటి భూపతి రెడ్డి అప్పుడు రైతులు చేస్తున్న ఉద్యమాన్ని అతను అండగా నిలబడ్డాడు. ఇప్పుడు మాకు ప్రాజెక్టు డిజైన్ పై ఏటువంటి సమాచారం లేకుండా అధికారులను పంపడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ డి ఈ.ప్రాజెక్ట్ వద్దకు వచ్చి రైతులను సముదయించినా రైతులు వినకపోవడం తో అధికారులు సర్వే చేయకుండా వెనుదిరిగారు.



# తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భావ సదస్సు కరపత్రం ఆవిష్కరణ

**తెలంగాణ వీణ సిద్దిపేట జిల్లా ప్రతినిధి:**

సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని రూపొందించిన కరపత్రాన్ని ఫ్రంట్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 9, 2024 ఉదయం పది గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదలో సదస్సు జరుగుతుందని తెలిపారు . ఈ సదస్సులో ప్రారంభో ఉపన్యాసం ప్రొఫెసర్ హరగోపాల్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తరపున మాట్లాడుతారన్నారు. ప్రొఫెసర్ కాశీం ప్రజాస్వామిక తెలంగాణ ప్రజా ఫ్రంట్ గురించి ఉపన్యసిస్తారని తెలిపారు. ప్రజా ఉద్యమాలు నిర్బంధంపై ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడతారని, మహిళలు, దళితులపై జరుగుతున్న మనువాదుల దాడులపై కాత్యాయని విద్మహే ఉపన్యసిస్తారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానాలపై వేణుగోపాల్ వీక్షణం సంపాదకులు మాట్లాడుతారని, ఈ సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు, సత్తయ్య, దుర్గారాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

**తెలంగాణ వీణ సిద్దిపేట జిల్లా ప్రతినిధి:**

చేపల వేటకు వెళ్ళి యువకుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట పట్టణ పరిధిలోని నర్సాపూర్ లో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు నర్సాపూర్ లో రాజు అనే యువకుడు సమీప వాగులోకి చేపల వేటకు వెళ్లాడు. మూడు రోజుల క్రితం చేపల కోసమని వాగులోకి వెళ్లిన రాజు ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి శుక్రవారం నీటి పైకి తేలడంతో స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న సిద్దిపేట టూ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వ విధానం ప్రకటించాలి

**-మీడియా అకాడమి చైర్మన్ వ్యవహారంపై అభ్యంతరం-ఇళ్ళస్థలాలకు దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను మభ్య పెట్టొద్దు**

**-టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్.**






**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండిం చింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరే కించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి చైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శు క్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగిం చారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులు గా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయో మానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టా లని, లేదంటే అధికారులు, జర్నలిస్టు యూని యన్ల ప్రతినిధులు,సీనియర్ పాత్రికే యులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు చైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ, మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వం లో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వం లో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చ రించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, హైదరా బాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనె జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి అవతారంలో శ్రీ విజయ దుర్గ మాత అలంకారం

**( తెలంగాణవీణ - కాప్రా )**

జై జవాన్ కాలనీ శ్రీ విజయ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అభిషేకములు, అర్చనలు సాయంత్రం దశవిధ నక్షత్ర హారతులతో అమ్మవారికి నక్షత్ర హారతి... రాత్రి 7 గంటలకు ప్రముఖ కూచపూడి నృత్య%శీ% గురువు శ్రీమతి రాధిక శిష్య బృందం చే నాట్య ప్రదర్శన కొనసాగింది .



# బాల త్రిపురసుందరి అవతారంలో అమ్మవారు

**తెలంగాణవీణ, కీసర :**


నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వీ నగర్ కాలనీ రోడ్డు నెంబర్ లో గణేష్ యాత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి అవతారంలో దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనితా సుధాకర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త గోపాల్ రెడ్డి, కొక్కొండ ఆగి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, సమీర్, నీకేష్ రెడ్డి, సుజాత, నవ్య, సరళ, మౌనిక, కావ్య, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి.. మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు

**తెలంగాణవీణ , కాప్రా :**

దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు అమ్మవారిని వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ ఫస్ట్ లైన్ లో మహా గౌరీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత అమ్మవారికి గురువారం రాత్రి మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి యూత్ అసోసియేషన్ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అరిష్టాలు తొలగిపోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరారు. ఈ సంవత్సరం మహాగౌరీ అసోసియేషన్ సభ్యులు అమ్మవారిని ఏర్పాటు చేయడం జరిగిందని, తొమ్మిది రోజులపాటు అమ్మవారు పది రూపాయలలో అవతరించే అలంకరణలు చేసి, ప్రత్యేకమైన నిష్ఠలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ రేవంత్ రెడ్డి, సిహెచ్ మాదేష్, ఎం జస్వంత్, జి విక్రమ్, ఎం కార్తీక్, ఎస్ సాయికిరణ్, వి అంజన్, వి సాయి, కె సాయి, టి ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కె సంతోష్, ఎస్ మల్లారెడ్డి, ఎస్ నరసింహారెడ్డి, బి శ్రీనివాస్, కె రామ్మూర్తి చారి, ఎం బాబు నాగ శ్రీనివాస్, డి శశి వత్సల్, రాందాస్, స్థానిక కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయం వీవియో గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య పరస్పర ఒప్పందం

**తెలంగాణ వీణ ములుగు**

శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం , వీవియో గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, ల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.బి. నీరజా ప్రభాకర్ ఆధ్వర్యములో నిర్వహించారు . వివియో అనేది గ్లోబల్ బిజినెస్ డెవలప్ మెంట్ కంపెనీ, ఇది దక్షిణ కొరియాకు చెందిన వివిధ సంస్థలు, కంపెనీలతో తమ అధికారిక ప్రతినిధిగా పని చేస్తోంది. వివియో యాంత్రీకరణ, ఖచ్చితమైన వ్యవసాయం, స్మార్ట్ వ్యవసాయం మరియు ప్రాసెసింగ్ టెక్నాలజీ వంటి సాంకేతిక వాణిజ్యీకరణ కోసం వ్యవసాయం ఉద్యానవన సంబంధిత ప్రాజెక్టులపై చురుకుగా పని చేస్తోంది. ఈ ఒప్పందం యొక్క ప్రధాన ఉద్దేశం ఉద్యాన పంటలలో కొరియన్ సాంకేతికతలను ధృవీకరించడం మరియు రైతులు, ఎఫ్ పిఓలు మరియు పరస్పర సంబంధిత రంగాలలో పరిశోధన సహకారాలతో సహా ఉద్యానవనంపై ఆసక్తిని కలిగి ఉన్న వివిధ వాటాదారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ భగవాన్ రిజిస్టార్ ఎం రాజశేఖర్ డాక్టర్ బి లక్ష్మీనారాయణ మధుసూదన్ రావు డైరెక్టర్ గ్లోబల్ రావేట్ లిమిటెడ్ లు పాల్గొన్నారు.





# పేదలకు కార్పొరేట్ వైద్యం అందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**

**తెలంగాణ వీణ గజ్వేల్**

రాష్ట్రంలోని పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేలూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని, దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసం రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ వారి జీవితాలలో వెలుగులు నింపడమే ప్రధాన ధ్యేయంగా ముందుకెళు తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, నాయకులు తోట ముత్యాలు, కీసర వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఆర్ఈజిఎస్ లో కూలీల సంఖ్యను పెంచాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి





**తెలంగాణ వీణ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి:**

శుక్రవారం సమికృత జిల్లా కార్యాలయ సముదాయంలోనీ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 2024-25 సంవత్సరంలో ఈజిఎస్ లో చేపట్టబోయే పనుల గుర్చి ఎపిఓ, ఈసి, టిఎ, ఈజిఎస్ సిబ్బందికి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంకి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... 2024-25సంవత్సరానికి కొత్త పనుల గుర్తించడం, క్రితం సంవత్సరం చేపట్టిన పనులు సైతం పూర్తి చెయ్యాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ లో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. లబ్దిదారులకు సకాలంలో పనులను కల్పించాలన్నారు. అలాగె గ్రామల్లో నర్సరిలకు స్థల అన్వేషణ చేసుకుని భూమిని చదును చెసి ఎక్కువ శాతం ఈత, తాటి, మొరియా విత్తనాలను సెకరించుకుని ఎర్రమట్టి, నల్లమట్టి లను సమకూర్చుకోవాలి. అలాగే జిల్లాలో శనిగరం, సింగరాయకొండ, తపాస్ పల్లి జలశయాలలో డిస్ట్రిబ్యూషన్ కెనాల్లను పూడిక తీత, పిచ్చి మొక్కల తొలగింపు ప్రక్రియ కోసం ఇరిగేషన్, ఈజిస్ అధికారులు కలిసి ఈజిఎస్ లొ పనులను పూర్తి చేసెందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామిణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, అడిషనల్ పిడి బాలకృష్ణ, ఎపిడి శివాజీ, క్యూసి లు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీసి క్యాడేట్స్ కి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన






**తెలంగాణ వీణ గజ్వేల్**

గజ్వేల్ పట్టణంలోని బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 33 తెలంగాణ బెటాలియన్ సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్సిసి కంబైండ్ ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో భాగంగా శుక్రవారం ఎన్సిసి విద్యార్థులకు గజ్వేల్ పట్టణ ట్రాఫిక్ సిఐ యం.మురళి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాకుండా ప్రమాదాల బారిన పడడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసిన సందర్భంలోనే తప్పకుండా హెల్మెట్ కూడా కొనాలని హెల్మెట్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో హెల్మెట్ లేకుండా నడపనని ప్రమాణం చేయించాలని, పుట్టినరోజు వంటి వేడుకలకు హెల్మెట్ బహుమతిగా ఇవ్వాలని తెలిపారు. 18 సంవత్సరాల తరువాత వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయబడడం వలన ఉద్యోగ నియామకాల సమయంలో ఇబ్బంది ఎదురవుతుందని సూచించారు. పెద్దలు లేనప్పుడు మైనర్ బాలబాలికలు వాహనాలు నడపవద్దని అలా నడిపినప్పుడు మైనర్ తో పాటు వాహనం యజమానిపై కేసు నమోదు చేయబడుతుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మద్యపానం సేవించి నడపడం వలన ప్రమాదం తీవ్రత ఎక్కువ ఉంటుందని మద్యపానం చేసిన తర్వాత వాహనాలు నడపరాదని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వాహనాలు నడపడం వలన వాహనం నడిపే వ్యక్తితో పాటు సాధారణ ప్రజలు కూడా ప్రమాదబారిన పడతారని తెలిపారు. ప్రమాదాల కారణంగా కుటుంబ పెద్దలు మరణించి నప్పుడు కుటుంబమంతా విచ్ఛిన్న మవు తుందని వారి పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై తప్పకుండా కేసులు నమోదు చేయబడు తాయని తద్వారా వారి లైసెన్స్ రద్దు చేయబడడం భవిష్యత్ లో ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హత పొందడం జరుగు తుందన్నారు. జాగ్రత్తగా ఉండాలని కోరారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్ వంటివికూడా ప్రమాదాలకి దారి తీస్తాయని సూచించారు. యువత అవసరానికి మించి ఫోన్ వాడడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధించలేరని అవసరం మేరకు మొబైల్ వాడుకొనిలక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు కృషి చేయాలని తెలిపారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి మార్గం సుగమవు తుందని అభినందించారు. కార్యక్రమం అనంతరం 33 బెటాలియన్ సంగారెడ్డి ఆడం ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి ఎం ఎస్ రావు సిఐ యం.మురళికి మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ రామ్ హరి, ఎఎన్ఓ లెఫ్టినెంట్ డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

# నైతిక విలువలు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

## -జమాయితే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు -జెఐహెచ్ తెలంగాణ అధ్యక్షులు




**తెలంగాణ వీణ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి:**

నైతిక విలువలు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జమాయితే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖలేద్ ముబషీర్ ఉజ్ జఫర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. జమాత్-ఎ-ఇస్లామీ హింద్ భారతదేశంలో 75 సంవత్సరాలుగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. నిరుపేదలకు, వితంతువులకు ఆర్థిక సహాయం అందించడం, అనాథలు, నిరాశ్రయులైన పిల్లలకు విద్యా సహాయం తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలనుచేపడుతుందన్నారు

తెలంగాణలో మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను, క్లినిక్ లను నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా వైద్యసేవలు కూడా అందిస్తోందని తెలిపారు. ఈ సంక్షేమ కార్యక్రమాలతో పాటు సామాజిక రుగ్మ తలను నిర్మూలించడానికి, ఆధ్యాత్మిక, ధార్మిక, నైతిక విలువలను ప్రోత్సహించ డానికి, సమాజంలో శాంతి సామరస్యాలను పెంపొందించడానికి జమాత్ పనిచేస్తోం దన్నారు. సామాజిక సమానత్వం కోసం, ముఖ్యంగా అణగారిన, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు.

మెరుగైన పాలన కోసం తెలంగాణ ప్రజలు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని జమాత్ భావిస్తోందని మైనారిటీలకు,ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. కాని వివిధ ప్రభుత్వ సంస్థలలో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడం, దిగజారుతున్న శాంతి భద్రతలు, పెరుగుతున్న నిరుద్యోగం వంటి కీలక సమస్యలపై తక్షణమే దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లుపై జమాత్ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసిం దన్నారు. ఈ బిల్లు వక్ఫ్ ఆస్తుల స్వయం ప్రతి పత్తిని, నిర్వహణను దెబ్బతీస్తుందని, ఈ బిల్లు మైనారిటీలకు రాజ్యాంగం ఇచ్చిన హామీలకు కూడా విరుద్ధమని, దేశవ్యాప్తంగా వక్ఫ్ సంస్థల హక్కులను ఈ బిల్లు దెబ్బతీసే అవకాశం ఉందని జమాత్ భావిస్తోం దన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ వైఖరి తీసుకోవాలని జమాత్ కోరుతోం దన్నారు. ఇటీవల హైదరాబాదులో చెరువులను పూడ్చి అక్రమంగా కట్టిన నిర్మాణాలను లక్ష్యంగా చేసుకున్నామంటూ "హైడ్రా" నిర్వహిస్తున్న కూల్చివేతలపై ప్రజల్లో తీవ్ర నిరసన ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని, చెరువులు, నాలాలు, జలాశయాలు, ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇది బాధ్యతే కాదు కర్తవ్యం కూడా, కానీ పేదలు, సాధారణ ప్రజల పట్ల ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని అన్నారు. మెదక్ లో మతోన్మా దశక్తులు రెచ్చిపోయిన సంఘటనలు, మత ఉద్రిక్తల తర్వాత ఇప్పుడు ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్లో ముస్లింల వ్యాపారాలు, ఆస్తులపై, మస్జిద్ లపై దాడులు జరిగాయని, పవిత్ర ఖుర్ఆన్ పట్ల అపచారం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మతోన్మాద సంఘటనలను అడ్డుకోవాలని, శాంతి, సామరస్యాన్ని నెలకొల్పాలని, తెలంగాణ పోలీసులు సత్వర చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జమాత్ కోరుతోం దన్నారు. ఇటీవల ఖమ్మంలో సంభవించిన వరద కారణంగా చాల ఆస్తి, ప్రాణనష్టాలు జరిగాయని ఖమ్మం లో జమాత్ రంగంలోకి దిగి, భారీ వర్షాల వల్ల వరదల వల్ల ప్రభావితులైన బాధితుల సహాయానికి, పునరావాసానికి చురుకుగా స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రారంభించిందని అన్నారు. తెలం గాణ ప్రభుత్వం పైన పేర్కొన్న సమస్యలపై తక్షణం దృష్టిపెట్టాలని జమాత్ కోరుతోందన్నారు. పాత్రికేయులు మెరుగైన సమాజ నిర్మాణానికి పనిచేయాలని, మత సామ రస్యానికి భంగం కలిగించే నకిలీ వార్తలు, పుకార్లను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తోందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు మొహమ్మద్ నయీమోద్దీన్ అహ్మద్, మొహమ్మద్ అలీమోద్దీన్ ఇర్షాద్, మీర్ జఫరూల్లా తహర్, అబ్దుల్ ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శిగా మద్దెర్ల శ్యాంసుందర్



**తెలంగాణ వీణ, హైదరాబాద్**

సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ కార్యదర్శిగా మద్దెర్ల శ్యాంసుందర్ నియమితులయ్యారు ఈ మేరకు బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన పదవి కోసం కృషిచేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధులకు, గ్రామస్థులకు దుప్పట్ల పంపిణీ మాజీ సర్పంచ్ ఎర్ర యాదమ్మ

**తెలంగాణ వీణ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి**

8వ వర్ధంతిని ఆమె కుమారులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట రూరల్ మండలం వెంకాటపూర్ గ్రామానికి చెందిన ఎర్ర యాదమ్మ 8వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు ఎర్ర ప్రకాష్, విజయ్ కుమార్, ఈశ్వరయ్యలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామంలోని వృద్ధులకు, గ్రామ ప్రజలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్ర ప్రకాష్ మాట్లాడుతూ 1995 నుంచి 2001 వరకు మా అమ్మ యాదమ్మ వెంకటాపూర్ సర్పంచ్ కొనసాగి మా ఊరికి ఎన్నో అభివృద్ధి పనులు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, తనవంతు సహాయ సహకారాలు అందించారని, అదేవిధంగా తన వంతు శాయశక్తుల కృషి చేశారని తను మన మధ్యలో లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉన్నారని అన్నారు. ఆమె కలలు కన్న ఆశయాల కోసం భవిష్యత్తులో మా అమ్మ అడుగుజాడల్లో నడిచి అమ్మ ఆశయాలను కొనసాగిస్తామని, తనవంతుగా గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దేవేందర్ రెడ్డి, గోపని లక్ష్మీ మల్లయ్య, రాజమహమ్మద్, గజ్జల ఎల్లయ్య, బిడిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్, ఎంహెచ్పిఎస్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ షేక్ దస్తగిరి, కోటగిరి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బ దుర్గయ్య, ఎర్ర కృష్ణ, దేవయ్య, హమాలీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిడాల కనకయ్య, గోపని చంద్రం, ఎర్ర సుధాకర్, దబ్బేట దాసు, స్వామి, కనకరాజు, భగవాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# అయ్యంగార్ బేకరీ ని ప్రారంభించిన జుబేర్ పాషా

**తెలంగాణ వీణ ములుగు**

వంటిమామిడి లోని బెంగళూరు అయ్యంగారి బేకరీ ని తెలంగాణ స్టేట్ బీఆర్ఎస్ యూత్ వింగ్ ,ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబైర్ పాషా ప్రారంభించారు. మన వంటిమామిడిలో చక్కటి నాణ్యతతో కూడిన బేకరి పెట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ బేకరినీ స్దానిక నాయకులతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందనీ వ్యాపార అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోగజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్, నరేందర్ సీనియర్ నాయకులు నగేష్ ఇతరులు పాల్గొన్నారు



# మాజీ సీఎం కేసీఆర్ కు ఆహ్వానం

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి...**

ఈనెల 27వ తారీఖున మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఏకైక కుమార్తె మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్య రెడ్డిల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు వివాహ ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి మల్లారెడ్డి తో కలిసి శుక్రవారం మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు



# జై దుర్గమ్మ జై జై దుర్గమ్మ.

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం మరియు ప్రాతఃకాల పూజ దేవి చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చనలు నీరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ చేశారు



# వ్యక్తి అదృశ్యం

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి**



ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.. వివరాలు ఎలా ఉన్నాయి.. నేరేడ్మెట్ కాకతీయ నగర్ లో నివసించే చంద్రబాబు (40), వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగం, భార్య స్వప్న మూడో తారీఖున సాయంత్రం ఐదు గంటలకు సికింద్రాబాద్ లోని తన యాక్టివ్ బండి సర్వీసింగ్ ఇచ్చి బండిని తీసుకురావడానికి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళాడు. తిరిగి రాలేదు బంధువుల స్నేహితుల ఇళ్లలోన వాకప్ చేసిన లేకపోవడంతో చంద్రబాబు భార్య స్వప్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు శుక్రవారం చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు.

# ఓయూ ఆర్ట్స్ కాలేజ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ వీణ/ఓయూ:**

బతుకమ్మ సంబురాలు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ లో ఘనంగా జరుపుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ -సైన్సెస్ కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆద్వర్యంలో శుక్రవారం సాయంత్రం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ప్రొఫెసర్లు, విధ్యార్థులు కలిసి ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ డా. సిఎస్.స్వాతి, ఎఆర్. నివేదిత, డా. డి.జయశ్రీ, సరిత, అనిత, సునిత, పద్మ, సౌమ్య, అపర్ణ, రేణుక, అఖిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మినీ ట్యాంక్ బండ్ పై లైట్స్ ఏర్పాటు.. మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్.

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.. మల్కాజిగిరి డివిజన్ సఫిల్ గూడ**

మినీ ట్యాంక్ బండ్ పై లైట్స్ హెచ్ఎండిఏ అధికారులతో మాట్లాడి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ ఏర్పాటు చేశారు. హెచ్ఎండిఏ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి, గుత్తే దారుని కి మినిటంక్ బండ్ పై టైల్స్ రేపైర్స్ రిపేర్, సేవరేజ్ డైవర్షన్ పనులను, సుందరికరణ పనులను చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎండిఏ. డి. ఈ రామారావు, మహేష్, నవీన్, మధు, తపన్ తదితరులు పాల్గొన్నారు.



# ఓయు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో హెచ్ ఓ డి విద్యాసాగర్ ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఎంతో అలరించాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసిన విద్యార్థులు, ప్రొఫెసర్లు పండుగ వాతావరణంలో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొ. మంగు, హెచ్ ఓ డి డా. విద్యాసాగర్ మాట్లాడుతూ తమ డిపార్ట్మెంట్ 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని పండుగలను ఘనంగా జరుపుకుంటున్నామని చెప్పారు. విద్యార్థినులు, ప్రొఫెసర్లు ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్దలతో బతుకమ్మఆడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శిరీష, సుశీల, శ్రీలత, డా. రమణారావు, డా. విజయేందర్ రెడ్డి, డా. యేసురత్నంతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రజా ధనాన్ని దోచుకున్న హరీష్ రావు అనుచరులు

**-అల్లీపూర్ ఫార్మర్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీలో భారీగా అక్రమాలు**

**-అవినీతికి పాల్పడ్డ చైర్మన్, సీఈఓలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సొమ్మును రికవరీ చేయాలి**

**-మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**తెలంగాణ వీణ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి:**

గత పది ఏండ్లలో సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్ రావు అనుచరులు భారీగా అవినీతికి పాల్పడుతూ అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని చిన్నకోడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం చిన్నకోడూరు ఫార్మార్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ అల్లీపూర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతు అల్లీపూర్ సోసైటీలో చైర్మన్, సీఈఓలు సొసైటీ మందు బస్తాలు కొనుగోలులో, రైతులకు సంబందించిన లోన్ల విషయంలో రైతుల నుండి లోన్లు రికవరీ చేసి అవి సొసైటీ అకౌంట్లో జమ చేయకుండా తమ వ్యక్తిగత ఖాతాలోకి వేసుకొని ఆ సొమ్మును తమ స్వంత అవసరాలకు వాడుకొని రైతుల నుండి మళ్ళీ రికవరీ చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతూ అడ్డగోలుగా అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. వారు చేసిన అవినీతిపై గత రెండు సంవత్సరాల క్రితమే సొసైటీ యాక్ట్ 51 ప్రకారం క్షుణ్ణంగా విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మా పార్టీ నాయకులతో కలిసి ఉన్నత అధికారులకు పిర్యాదు చేసినా, పలుమార్లు ప్రెస్ మీట్లు పెట్టి న్యూస్లో వచ్చినా స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తన అనుచరులకు ఎక్కడ ఇబ్బంది కలుగుతుందో అనే ఉద్దేశ్యంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి విచారణను అడ్డుకొని కాలయాపన చేసేలా చేసారని మండిపడ్డారు. ఇప్పుడు మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఉమ్మడి జిల్లా పెద్దలు మంత్రి దామోదర్ రాజ నర్సింహా, మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల దృష్టికి తీసుకువెళ్లగా అధికారులు తక్షణమే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అదేశించారు. వెంటనే విచారణ చేసిన అధికారులు అవినీతికి పాల్పడింది వాస్తావమేనని సుమారు ?1358787 రూపాయలకు చైర్మన్, సీఈఓలు అవినీతికి పాల్పడ్డారని వారికి రికవరీ నోటిస్ లు జారీ చేసారన్నారు. వెంటనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటు, అవినీతి పాల్పడ్డ సొమ్ము రికవరీ చేసి, చైర్మన్ సీఈఓలను డీజాల్వ్ చేసి వారిపై క్రమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. అంతే కాకుండా సొసైటీలో గత పది ఏండ్ల కాలంలో జరిగిన అవినీతిపై లోతైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకొని అల్లీపూర్ సొసైటినీ రక్షించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, ఎన్ఎస్యుఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, ఇబ్రహీంనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మందపల్లి సంపత్, కస్తూరుపల్లి అధ్యక్షులు నక్క రాజు, ఎల్లయ్య పల్లి అధ్యక్షులు సిద్దుల కుమార్ స్వామి, చిన్నకోడూరు గ్రామ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశం, అనంతసాగర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దొంతరాబోయిన సంపత్, సీనియర్ నాయకులు నముండ్ల వినోద్, పుచ్చాకాయల వెంకటరెడ్డి, మందల తిరుపతి రెడ్డి, మీసం రాకేష్, ఎగుర్ల రాములు, కొమ్ము విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# పని చేసుకుంటూ పోతే పదవులు వాటంతటఅవే వస్తాయి

**-27 ఏళ్ల వయసులో ఎమ్మెల్యేగా పోటీ చేశా..-38ఏళ్లలో ఆనేక కష్టాలు చూశా**

**-పార్టీ పగ్గాలు చేపడతానని కలలో కూడా అనుకోలేదు -నిజామాబాద్ సన్మాన సభలో పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**తెలంగాణా వీణా హైదారాబాద్**

ఓ సాధారణ కార్యకర్త పార్టీ అధ్యక్ష పదవి చేపట్టడమనేది కాంగ్రెస్ లోనే సాధ్యమని భవిష్యత్ కార్యకర్తల దేనని పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పీ సి సి అధ్యక్షులు గా భాద్యతలు చేపట్టిన మొట్ట మొదటి సారిగా నిజా మాబాద్ కు వచ్చిన ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మధ్యాహ్నం ఘన స్వాగతం పలికారు.బోర్గం పీ చౌరస్తా నుంచి పాత కలెక్టరేట్ వరకు భారీ స్వాగతం ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రసంగించారు. రాజకీయాల్లో పని చేసుకుంటూ పోతే పదవులు వాటంతట అవే వస్తాయనీ, తన రాజకీయ జీవితంలో 38ఏళ్లలో ఎన్నో కష్టాలు భరించానని ,కష్టానికి వడ్డీతో కలిపి పి సి సి పదవి దక్కిందన్నారు. పీ సి సి అధ్యక్షున్ని అవుతానని కలలో కూడా ఊహించలేదనీ తల్లి దండ్రుల ఆశీర్వాదం తనకు తొడైందన్నారు.డి ఎస్. తన మధ్య లేక పోవడం భదకరమని ఆయన తనకు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా అవకాశం ఇచ్చారన్నారు. డి ఎస్ తో విభేదాలున్న ప్పటికి ఆయన తన రాజకీయ గురువని,27 ఏళ్లకే డిచ్ పల్లి ఎమ్మేల్యే అభ్యర్థిగా పోటీ చేశానని చెప్పారు.రాజకీయాల్లో ఆరోగ్య కరమైన పోటీ ఉండాలన్నారు.పీ సి సి పదవికి మధుయాష్కి తో పాటు లక్ష్మణ్ కుమార్ పోటీ పడ్డారని,ఎవరికి భాద్యతలు అప్పగించినా హై కమాండ్ మాటను జవ దాటెవారిమి,కాదని స్పష్టం చేశారు.తన ఊహ తెలియని రోజుల్లో ఇందిరా గాంధీ తో ఫోటో దిగానని, ఐదుగురు గాంధీలతో తనకు అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు.

**దళిత బిడ్డకు ఏ ఐ సి సి.బి సి కి పి సి సి.**

కాంగ్రెస్ లో కష్ట పడిన వారికి గుర్తింపు ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ మరో సారి గుర్తు చేశారు.మల్లికార్జున ఖర్గే కు ఏ ఐ సి సి, భాధ్యత లప్పగించి దళితుల పై కాంగ్రెస్ కు ఉన్న ప్రేమను మరోసారి రుజువు చేసిందన్నారు. వెనుక బడిన వర్గాలకు చెందిన బి సీ నైన తనకు పి సి సి ఇచ్చిందన్నారు అజారుద్దీన్ కు వర్కింగ్ ప్రెసిడెంట్,షబ్బీర్ ఆలీకి ప్రభుత్వ సలహాదారు పదవులను ఇచ్చి కాంగ్రెస్ ముస్లిం లను గౌరవించిందన్నారు.

**ఫామ్ హౌస్ లో కే సి ఆర్ ఎంజయ్**

పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేసిన కే సి ఆర్ అక్రమ సంపాదన తో ఫామ్ హౌస్ లో ఎంజాయ్ చేస్తున్నాడని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఇప్పటి వరకు ఆయన ప్రజల్లోకి రావడం లేదన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉందంటే అందుకు ప్రజలే కారణమని,పదేళ్లు కాంగ్రెస్ ఖచ్చితంగా అధికారంలో ఉంటుందన్నారు.



# శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ లో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి దేవి అలంకారం లో భక్తులకు దేవి దర్శనం ఇచ్చారు మాలా ధారణ స్వాములంత అమ్మ వారిని లలిత సహస్ర నామాలతో కుంకుమ అర్చన చేశారు ఈ కార్యక్రమం లో మహిళా భక్తులు తమ కోరికలు తీర్చమని నిష్టతో నీకు పూజలు చేస్తామని మంగళ హారతులు పాడి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి దర్శనం కోసం వివిధ కాలనీ మహిళలు తరలి వచ్చారు





# రైతుల సమావేశానికి పెద్ద ఎత్తున్న తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిలుపు

**తెలంగాణ వీణ / యాదగిరిగుట్ట:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరగనున్న ఈ మూసి ప్రక్షాళన గురించి చర్చించి ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టేందుకు రైతులాంత ఏకమై ఈ సమావేశంలో పాల్గొనాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. మూసినది జీవనది అన్నారు. పది సంవత్సరాలు గత ప్రభుత్వం మూసి నది గురించి ఊసే ఎత్తాలేదన్నారు.మూసి ప్రక్షాళన ను పది సంవత్సరాలుగా విస్మరించారన్నారు. రైతులకు సంబంధించిన పంటలు,కూరగాయలు,పాలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని అందుకే ఇప్పటి ప్రజాప్రభుత్వం మూసిప్రక్షాళన కు నిధులు కేటాయించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న మూసిప్రక్షాళన కు రైతులంతా సహకరించాలన్నారు.ఇంత మంచి పని చేస్తున్న రేవంత్ రెడ్డి పై ప్రతిపక్షాలు అనేక రకాలుగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ ప్రాంత ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో,ఎమ్మెల్యేలాంత కలసి ప్రభుత్వనికి అండగా ఉంటూ..మూసి ప్రక్షాళనలో భాగమై మూసీ నది నీళ్లను కొబ్బరి నీళ్లలాగా చేస్తామని తెలిపారు.



# సోయా మిల్క్ అమృతంతో సమానమే..!

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

సోయా పాలు పూర్తిగా మొక్కల నుంచి లభించే ప్రోటీన్. శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన అమినో యాసిడ్స్ ఈ పాలలో ఉంటాయి. సోయా పాలలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ పాలలో కాల్షియం, పొటాషియంలు పుష్కలంగా ఉంటాయి. సోయా పాలలో కొలస్ట్రాల్ అసలు ఉండదు. అలాగే శాచురేటెడ్ ఫ్యాట్స్ కూడా చాలా తక్కువగా ఉంటాయి. సోయా పాలు తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అండాశయానికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల అలెర్జీ, ఇతర చర్మ సమస్యలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉందంటున్నారు. ఇందులో ఈస్ట్రోజెన్ అధిక పరిమాణంలో లభిస్తుంది. ఇది శరీరంలో హార్మోన్లను పెంచేందుకు సహాయపడుతుంది. కాబట్టి అతిగా ఈ పాలను తాగొద్దు. మోనోపాజ్ సమయంలో చాలా మంది మహిళలు బోలు ఎముక వ్యాధికి గురవుతారు. సోయా పాలు తాగడం వల్ల ఆ సమస్య రాకుండా ఉంటుంది. సోయా పాలలో కొవ్వులు తక్కువ. ప్రోటీన్లు, ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి సోయా పాలు మంచి ఆహారం. జుట్టు పెరుగుదలకు సోయా పాలు చాలా ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదులకు అవసరమయ్యే ప్రోటీన్లను సోయా పాలు కలిగి ఉంటాయి.సోయా పాలలోని కొన్ని సమ్మేళనాలు చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తాయి. అలాగే చర్మాన్ని తేమగా ఉంచుతాయి. చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. కాల్షియం శాతం ఎక్కువగా ఉండే సోయా పాలను క్రమం తప్పకుండా తాగితే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది.సోయాబీన్ పాలు ప్రతి రోజూ తాగితే శరీరంలో హిమోగ్లోబిన్‌ను పెంచుతాయి. ఇందులో ఫైబర్ వంటి మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి సులభంగా రక్తహీనత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతే కాకుండా సోయా మిల్క్ తాగడం వల్ల బరువు నిర్వహణ, మధుమేహం, చర్మానికి కూడా మేలు జరుగుతుంది.ఇందులో విటమిన్ బి12 అధిక పరిమాణంలో లభిస్తుంది. కాబట్టి ఈ పాలను ప్రతి రోజూ తాగడం వల్ల శరీర బలహీనత సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా శరీరం శక్తవంతంగా తయారవుతుంది. బరువు తగ్గాలనుకుంటే సోయాబీన్ పాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా లభిస్తాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## ఏడుగురు మావోయిస్టుల హతం

ఛత్తీస్‌గఢ్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి తుపాకీ శబ్దాలతో దద్దరిల్లాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్ సందర్భంగా శుక్రవారం మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. నారాయణపూర్-దంతేవాడ సరిహద్దు ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో ఎన్‌కైంటర్ ప్రారంభమైంది. ఇరు వర్గాల మధ్య భీకరంగా కాల్పులు జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు హతమైనట్లు దంతెవాడ ఎస్పీ తెలిపారు.నక్సలైట్లు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో భద్రతా బలగాలు సురక్షితంగా ఉన్నాయి. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలుస్తోంది. నారాయణపూర్, దంతెవాడ జిల్లాల పోలీస్ బృందాలు ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి. బస్తర్ వ్యాప్తంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# రుణమాఫీ చేసి తీరుతాం..

## ఏ ఒక్క రైతు అధైర్యపడొద్దు

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పుకొచ్చారు. కష్టమైనా.. ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తామని మరోసారి స్పష్టంచేశారు. అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తామని వెల్లడించారు.




6TV తెలుగు

తెలంగాణ వీణ

తెలుగు దినపత్రిక

For Advertisements

8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL


# భారత్ పర్యటనకు రానున్న మాల్దీవుల అధ్యక్షుడు

## ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించె అవకాశం

న్యూఢిల్లీ,అక్టోబర్4(తెలంగాణ వీణ):

మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనకు వస్తున్నారు. ద్వైపాక్షిక సంబంధాల కోసం ఆయన ఇండియాలో తొలి పర్యటన చేయబోతున్నారు. జూన్‌లో ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి వచ్చి వెళ్లిపోయారు. ఇప్పుడు ద్వైపాక్షిక సంబంధాల కోసం భారత్‌లో పర్యటించబోతున్నారు. అక్టోబర్ 6 నుంచి 10 వరకు ఇండియాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా భారత్‌లోని పలు ప్రాంతాలను సందర్శించ నున్నారు.ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మాల్దీవుల మంత్రులు ఇష్టానుసారంగా నోరు పారేసుకున్నారు. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తెగిపోయాయి. అంతేకాకుండా భారతీయులు మాల్దీవులు వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుంచి మాల్దీవుల పర్యాటకం తీవ్రంగా దెబ్బతింటూ వస్తుంది. అంతేకాకుండా ముయిజ్జు.. చైనాకు అనుకూలంగా వ్యవహరించడం కూడా భారతీయులకు రుచించలేదు. దీంతో మాల్దీవుల పరిస్థితి దారుణంగా తయారైంది. ఇక గత్యంతరం లేక ముయిజ్జు భారత్‌తో సంబంధాలు పెంచుకునేందుకు తహతహలాడుతున్నారు. దాదాపు ఐదు రోజుల పర్యటన కోసం ముయిజ్జు భారత్‌కు వస్తున్నారు. ఈ పర్యటనలో ప్రాముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు.మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ 6 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. భారత్‌లో తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదేనని పేర్కొంది. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కూడా సమావేశమం కానున్నారు. పర్యటనలో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ప్రధాని మోడీతో ముయిజ్జు చర్చలు జరపనున్నారు. ఇక వ్యాపార కార్య క్రమాలకు హాజరయ్యేందుకు ముంబై, బెంగళూరు ప్రాంతాలను కూడా సందర్శిస్తారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఇటీవల మాల్దీవులను సందర్శించారు. అధ్యక్షుడు ముయిజ్జు గత సంవత్సరం నవంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్ నుంచి ఇదే తొలి పర్యటన. ఇరు దేశాల సంబంధాలపై చర్చించారు. ఇరు దేశాలు అభివృద్ధి సహకారాన్ని పంచుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది.

# ఎల్‌ఏసీ వెంబడి చైనా వేగంగా నిర్మిస్తోంది

## ఎయిర్ చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్4(తెలంగాణ వీణ):

వాస్తవాధీన రేఖ వెంబడి, ముఖ్యంగా లద్దాఖ్ సెక్టార్‌లో చైనా వేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయిసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారంనాడు తెలిపారు. ఇండియా సైతం అదే స్థాయిలో సరిహద్దుల వెంబడి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ ఫోర్స్ డే' రానున్న నేపథ్యంలో శుక్రవరంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ చోట్ల నెలకొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయ ఆయుధ తయారీ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా స్వదేశీ ఆయుధాలే ఉండాలన్నారు.మూడు యూనిట్ల ఎస్-400 మిజైల్ సిస్టమ్స్‌ను రష్యా నుంచి దిగుమతి అయ్యాయని, తక్కిన రెండు యూనిట్లను వచ్చే ఏడాది అందజేస్తామని ఆ దేశం వాగ్దానం చేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఏపీ సింగ్ తెలిపారు. ఇండియా వద్ద 83 లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (%బాజూం%) ఉన్నారు. త్వరలోనే 97 మార్క్ 1, మార్క్ 2 ఎయిర్‌క్రాఫ్ట్ సేకరించనున్నామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే వెళ్లే మీడియం-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిజైల్స్ (ఎంఆర్ఎస్ఏఎం), ఆకాష్ మిసైల్ సిస్టమ్ ను ప్రవేశపెట్టే ప్రక్రియ జరుగుతోందన్నారు.

# ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు

## బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..

## కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన

## కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట,అక్టోబర్4(తెలంగాణ వీణ):

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన, కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన అని సూర్యాపేట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సభ్యత్వ బీమా, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు ), ఎల్‌వోసీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇల్లు ఇస్తారని నమ్మి ఓట్లేస్తే ఉన్న ఇల్లు కూలగొట్టే పరిస్థితి దాపురించిందన్నారు. రైతు భరోసా లేదు, ఉన్న రైతుబంధు ఇస్తలేరు. అభివృద్ధి చేతకాకనే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. హామీలను గలికొదిలేసి అభివృద్ధిని ఆటకెక్కించారు. ప్రజల సమస్యలు పట్టకపోగా.. వాళ్లే ఇబ్బందులకు గురిచేస్తున్నరు.. అభివృద్ధి చేసిందెవరో, ఆగం చేస్తున్నదెవరో ప్రజలంతా గమనిస్తున్నరు. హంస పాలను, నీళ్లను వేరు చేసినట్లు ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్టీ సభ్యత్వ బీమాతో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.



# మహారాష్ట్ర సచివాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

## సచివాలయం మూడో అంతస్తు నుంచి దూకిన ఎమ్మెల్యే

ముంబై,అక్టోబర్4(తెలంగాణ వీణ):

మహారాష్ట్ర సచివాలయం మంత్రాలయం వద్ద శుక్రవారంనాడు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సచివాలం మూడో అంతస్తు నుంచి అధికార కూటమికి చెందిన ఎన్‌సీపీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్ సహా పలువురు గిరిజన ఎమ్మెల్యేలు కిందకు దూకడం కలకలం రేపింది. అయితే ఇలాంటి ఘటనలను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన సేఫ్టీ వల లో వారు చిక్కుకుపోయారు. పోలీసులు వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. జీర్వాల్‌తో పాటు బీజేపీ ఎంపీ హేమంత్ సవ్రా, ఎమ్మెల్యేలు కిరణ్ లహమతే, హిరిమాన్ ఖోస్కర్, రాజేష్ పటేల్ కూడా సేఫ్టీ నెట్‌లపై దూకిన వారిలో ఉన్నారు. పోలీసులు వారిని బయటకు తెచ్చిన తర్వాత కూడా వారు తన నిరసనను మంత్రాలయ ఆవరణలో కొనసాగించారు. పంచాయతీల (ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్-పీఈఎస్ఏ) చట్టం 1996 కింద గిరిజనులను ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించాలని గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతున్నారు. పీఈఎస్ఏలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అక్టోబర్ 2023 నుంచి 17 వివిధ కేటగిరీల్లో గిరిజనుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నిలిపి వేశారని వారు తెలిపారు. రెవెన్యూ, ఆరోగ్య శాఖ సహా పలు శాఖల్లో టీచర్లు, ఫారెస్ట్ గార్డు, ఇతర పోస్టులకు రిక్రూట్‌మెంట్ జరుపుతున్నారని, గిరిజనేతరులు ఉద్యోగాల్లో చేరడం, నియామక పత్రాలు అందుకోవడం జరిగినా, పీఈఎస్‌లో రిజర్వ్‌డ్ పోస్టులను ఇంతవరకూ రిక్రూట్ చేయలేదని వారన్నారు. పీఈసీఏ కింద షెడ్యూల్డ్ ట్రైబ్ అభ్యర్థులను నియామకాల సస్పెండ్‌కు వ్యతిరేకంగా, ఎస్సీ జాబితాలో ధాంగర్స్‌ను చేర్చడాన్ని నిరసిస్తూ వీరంతా ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రిని కలుసుకునేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతోనే తాము మంత్రాలయ నుంచి కిందకు దూకాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. 15 నుంచి 16 మంది గిరిజన ఎమ్మెల్యేలు మంత్రాలయ వద్ద నిరసనల్లో పాల్గొనగా, వారిలో పలువురు అక్కడి నెట్‌లపైకి దూకారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు గిరిజన ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే శుక్రవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# కన్వీనర్ కోటా సీట్లకు వెబ్‌ఆప్షన్లు ప్రారంభం..

## అక్టోబరు 6 వరకు అవకాశం

## కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల కోసం రెండో రౌండ్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ రౌండ్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రెండో రౌండ్‌లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. అక్టోబరు 4 మధ్యాహ్నం నుంచి 6వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని ప్రకటనలో తెలిపింది. ఇక కన్వీనర్ కోటా కింద మొదటి రౌండ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు అక్టోబరు 4వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటలోపు కేటాయించిన మెడికల్ కాలేజీలో చేరాల్సి ఉంటుందని యూవర్సిటీ పేర్కొంది. మరోవైపు మేనేజ్‌మెంట్ కోటా కింద మొదటి దశ కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్ సీట్లను దక్కించుకున్న విద్యార్థుల వివరాలను కూడా కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ గురువారం ప్రకటించింది. కాలేజీల వారీగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఆర్మీ కేటగిరీ కన్వీనర్ కోటా సీట్ల ప్రాధాన్య క్రమాన్ని సైనిక్ వెల్ఫేర్ బోర్డు ప్రకటించింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 447 మంది అర్హత సాధించారు. 31 మందికి సరైన పత్రాలు లేవని వెల్లడించింది. మొత్తంగా 478 మంది అభ్యర్థుల ప్రాధాన్య క్రమాన్ని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీకి అందించింది. ఈ మేరకు హెల్త్ వర్సిటీ తాజా ప్రకటన విడుదల చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్యాంకుల్లో 1511 పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పెరిగింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు అక్టోబర్ 4వ తేదీతో తుది గడువు ముగియనుంది. తాజా ప్రకటనతో ఆన్‌లైన్ దరఖాస్తులకు అక్టోబర్ 14వ తేదీ వరకు అవకాశం ఇస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# అనర్హతకు గురైన నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు

## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

తెలంగాణలో ఉపఎన్నికల అంశం తరుచూ వినిపిస్తోంది. కొన్ని నియోజక వర్గాలకు ఉపఎన్నికలు ఖాయ మని బీఆర్ఎస్ నేతలు పదే పదే చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి జంప్ అయిన ఎమ్మెల్యేల నియోజక వర్గాల్లో బైపోల్స్ జరుగు తాయనేది గులాబీ నేతల మాట. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయమని అంటున్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. తాజాగా చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కాంగోలో పడవ బోల్తా

## ఘటనలో 78 మంది మృతి

కాంగో,అక్టోబర్4(తెలంగాణ వీణ):

మధ్య ఆఫ్రికా దేశమైన కాంగోలోని తూర్పు ప్రాంతంలోని కివు సరస్సులో గురువారం వందలాది మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా పడడంతో 78 మంది మరణించారు. ఈ మేరకు స్థానిక అధికారి ఒకరు సమాచారం అందించారు. ఘటన సమయంలో 278 మంది ఉన్నారని.. దక్షిణ కివు ప్రావిన్స్ గవర్నర్ జీన్-జాక్వెస్ పురుసీ తెలిపారు. ఘటనలో 78 మంది మరణించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. అంతకుముందు, బోటులో దాని సామర్థ్యం కంటే ఎక్కువ మంది ప్రయాణికులు ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కిటుకు రేవుకు కొన్ని మీటర్ల దూరంలో పడవ మునిగిపోయింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా నుండి ఉత్తర కివు ప్రావిన్స్‌లోని గోమాకు పడవ ప్రయాణిస్తుండగా ఈ ఘటన జరిగింది. ఇదివరకు జూన్‌లో రాజధాని కిన్షాసా సమీపంలో ఫెర్రీ మునిగిపోవడంతో 80 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు.

# తెలంగాణకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భారీ విరాళం

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

వరద బాధితుల సహాయార్థం తెలంగాణ సీఎం సహాయ నిధికి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1,01,75,000 విరాళం అందించింది. అసోసియేషన్ ప్రతినిధులు నర్సింహారెడ్డి, సురేందర్ పాటు ఇతర ముఖ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ ను కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం కార్యక్రమాలకు అండగా విరాళం అందించినందుకు వారిని సీఎం అభినందించారు.

# చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు


## సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ

హైదరాబాద్,అక్టోబర్4(తెలంగాణ వీణ):

చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.. సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖసీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సీఎంకు లేఖ రాశారు. అజీజ్ నగర్‌లో తన బంధువుల పేరు మీద ఉన్న ఫామ్ హౌస్‌కు అధికారులను పంపించాలని కోరారు. 'ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మా నిర్మాణం ఉంటే మార్క్ చేయించండి. మా సొంత ఖర్చులతో ఆ నిర్మాణాలను కూల్చి వేస్తామని మీకు హామీ ఇస్తున్నాను. చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.' అని కేవీపీ స్పష్టం చేశారు.








# పెళ్లి చేసుకున్న ఆఫ్ఘాన్ క్రికెటర్ రషీద్ ఖాన్..

ఆఫ్ఘనిస్తాన్ యంగ్ సెన్సేషన్ రషీద్ ఖాన్, పెళ్లి చేసుకున్నాడు. కాబూల్‌లో ఘనంగా జరిగిన ఈ వివాహ వేడుకకు దాదాపు 11 వేల మంది అతిథులు హాజరయ్యారు. మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓమర్‌జాయ్, నజీబుల్లా జద్రాన్, రెహ్మత్ షా, ముజీబ్ వుర్ రెహ్మాన్ వంటి ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్లు... రషీద్ ఖాన్ పెళ్లి వేడుకకు హాజరయ్యారు. గౌహతికి చెందిన జోయితా బసు ఖాన్ ఉరఫ్ సోమా ఖాన్ అనే యువతిని రషీద్ ఖాన్ పెళ్లాడినట్టు సమాచారం. ఎంబీఏ చేసిన సోమా ఖాన్ ఫోటోలు కానీ, వీడియో కానీ ఎక్కడా చూపించలేదు. రషీద్ ఖాన్‌తో పాటు తన ముగ్గురు సోదరు ఆమీర్ ఖలీల్, జకీఉల్లా, రజా ఖాన్ కూడా ఒకేరోజు వివాహం చేసుకున్నారు. ఆఫ్ఘాన్‌లో అత్యంత ధనిక క్రికెటర్లలో ఒకడైన రషీద్ ఖాన్, కాబూల్‌లో విలాసవంతమైన ఇంపీరియల్ కాంటినెంటల్ హెూటల్‌లో జరిగింది. అయితే 26 ఏళ్ల రషీద్ ఖాన్ పెళ్లి గురించి సోషల్ మీడియాలో చాలా పెద్ద చర్చ మొదలైంది. దీనికి కారణం ఆఫ్ఘనిస్తాన్ జట్టుకి వరల్డ్ కప్ గెలిపించేవరకూ తాను పెళ్లి చేసుకోనని రషీద్ ఖాన్ వ్యాఖ్యానించినట్టు ఓ వార్త, తెగ వైరల్ అయ్యింది.. అయితే ఈ వైరల్ వార్తలో నిజం లేదని రషీద్ ఖాన్ చాలా సార్లు చెప్పాడు. టీనేజ్ వయసులోనే ఆఫ్ఘాన్ క్రికెట్ టీమ్‌లోకి వచ్చిన రషీద్ ఖాన్, తన జట్టును మంచి పొజిషన్‌లో నిలబెట్టడమే తన ప్రధాన లక్ష్యమని.. ఆ తర్వాతే ప్రేమ, పెళ్లి గురించి ఆలోచిస్తానని చెప్పాడు. అయితే ఈ మాటలను కాస్త తప్పుగా అర్థం చేసుకున్న కొంతమంది... ఆఫ్ఘనిస్తాన్ జట్టుకి, వరల్డ్ కప్ గెలిపించేవరకూ తాను పెళ్లి చేసుకోనని రషీద్ ఖాన్ చెప్పినట్టుగా మలిచారు.. తాను ఎప్పుడూ అలా చెప్పలేదని, ఈ వార్త ఎలా మొదలైందో కూడా తనకు అర్థం కావడం లేదని టీ20 వరల్డ్ కప్ 2021 సమయంలో కామెంట్ చేశాడు రషీద్ ఖాన్.. సెప్టెంబర్‌లో సౌతాఫ్రికాపై వన్డే సిరీస్ గెలిచింది ఆఫ్ఘనిస్తాన్ జట్టు. సౌతాఫ్రికాపై ఆఫ్ఘాన్‌కి ఇదే మొట్టమొదటి విజయం. అంతకుముందు టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీలో సెమీ ఫైనల్‌కి అడుగుపెట్టింది. ఐసీసీ టోర్నీల్లో ఆఫ్ఘనిస్తాన్‌కి ఇదే బెస్ట్ పర్ఫామెన్స్.. టీ20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాపై 21 పరుగుల తేడాతో గెలిచి షాక్ ఇచ్చిన ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 84 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది. టీమిండియా మినహా క్రికెట్ ఆడే 46 దేశాలపై విజయాలు అందుకుంది ఆఫ్ఘనిస్తాన్ జట్టు.. ఇప్పటిదాకా వన్డేల్లో 190, టీ20ల్లో 152 వికెట్లు తీసిన రషీద్ ఖాన్, ఫ్రాంఛైజీ క్రికెట్‌లో 500లకు పైగా వికెట్లు తీశాడు.



# పాండ్యా బౌలింగ్‌పై టీమిండియా కోచ్ అసంతృప్తి!



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. శ్రీలంకతో టీ20 సిరీస్ అనంతరం భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. ఆదివారం నుంచి బంగ్లాదేశ్‌తో ప్రారంభం కానున్న మూడు టీ20ల సిరీస్‌తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే టీమిండియాతో కలిసిన హార్దిక్ పాండ్యా.. తొలి టీ20 వేదికైన గ్వాలియర్‌లో ముమ్మరంగా సాధన చేస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టిన హార్దిక్ పాండ్యా.. గంటల కొద్దీ నెట్స్‌లో బంతులు వేసాడు. టీమిండియా నయా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్.. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను పర్యవేక్షించాడు. అయితే హార్దిక్ బౌలింగ్ తీరుపై మోర్నీ మోర్కెల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ విషయంపై హార్దిక్ పాండ్యాతో మోర్నీ మోర్కెల్ సుదీర్ఘంగా చర్చించాడని.. బౌలింగ్ శైలిలో కాస్త మార్పు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. హార్దిక్ పాండ్యా స్టంప్స్‌కు దగ్గరగా వెళ్లి బంతులు వేస్తున్నాడని గుర్తించి మోర్నీ మోర్కెల్.. పలు సలహాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాకు సలహాలు ఇచ్చిన అనంతరం మోర్నీ మోర్కెల్ యువ పేసర్ల ప్రాక్టీస్‌ను పర్యవేక్షించాడు.ఐపీఎల్ సెన్సేషన్ మయాంక్ యాదవ్ ఈ టీ20 సిరీస్‌కు ఎంపికవ్వగా.. అతను ప్రధాన ఆకర్షణగా మారాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులేసి అందరి దృష్టిని ఆకర్షించిన మయాంక్ యాదవ్.. గాయంతో భారత్ తరఫున ఆడే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఇప్పుడు గాయం నుంచి పూర్తిగా కోలుకొని బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యాడు. అతనితో పాటు మరో యువ పేసర్ హర్షిత్ రాణా కూడా బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ కూడా ముమ్మరంగా సాధన చేశాడు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా.. బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడిన ఆటగాళ్లను టీ20 సిరీస్‌కు దూరంగా ఉంచారు. దాంతో కుర్రాళ్లతో కూడిన జట్టును సూర్యకుమార్ యాదవ్ నడిపించ నున్నాడు.

# షమీని మళ్లీ టార్గెట్ చేసిన మాజీ భార్య

భారత్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ చాలా కాలం తర్వాత ఇటీవల తన కుమార్తెను కలుసుకున్నాడు. భార్య హసీన్ జహాన్‌తో ఆరేళ్ల క్రితం విడిపోయిన షమీ.. కుమార్తెతో కలిసి షాపింగ్ చేస్తున్న వీడియోను సోషల్ మీడియా పోస్ట్ చేశాడు. అయితే ఆ షాపింగ్ అంతా షో అంటూ షమీపై మరోసారి హసీన్ జహాన్ విరుచుకుపడింది. "బెబో.. చాలా రోజుల తర్వాత మళ్లీ నిన్ను చూశాను. ఎంతలా నిన్ను ప్రేమిస్తున్నానో మాటల్లో చెప్పలేను" అంటూ కూతురితో కలిసి షాపింగ్ చేస్తున్న వీడియోను షమీ పోస్ట్ చేయగా.. అభిమానుల నుంచి చాలా పాజిటివ్ రియక్షన్స్ వచ్చాయి. కానీ.. మహ్మద్ షమీ ఇష్యూ ఏదైనా వెంటనే రంగంలోకి దిగిపోయే హసీన్ జహాన్.. ఈసారి కూడా అతడ్ని వదల్లేదు. షమీ గురించి ఆనంద్‌బజార్.కామ్‌తో హసీన్ జహాన్ మాట్లాడుతూ "నా కుమార్తె పాస్‌పోర్టు గడువు ముగిసింది. కొత్త పాస్ పోర్టుకు షమీ సంతకం అవసరం. దాంతో ఆమె తన తండ్రిని కలిసేందుకు వెళ్లినా షమీ సంతకం చేయలేదు. కూతురితో కలిసి షాపింగ్ మాల్‌కు వెళ్లాడు. వాస్తవానికి అది షమీ ప్రచారం చేసే కంపెనీ. అందుకే అతడ్ని అక్కడికి తీసుకెళ్లింది. నా కుమార్తె ఆ దుకాణం నుంచి బూట్లు, బట్టలు కొనుగోలు చేసింది. కానీ.. వాటికి షమీ డబ్బులు చెల్లించలేదు. ప్రమోషన్‌లో భాగంగానే ఆ షాపింగ్ చేశారు. కాబట్టే.. షమీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. నిజానికి నా కుమార్తెకు గిటార్, కెమెరా కావాలి. కానీ షమీ ఆ వస్తువులను కొనివ్వలేదు" అని చెప్పుకొచ్చింది. కూతురు గురించి షమీ ఎప్పుడూ అడగడని హసీన్ జహాన్ తెలిపింది. నెల రోజుల క్రితమే పాపని కలిశాడని.. కానీ అప్పుడు ఎలాంటి పోస్టులు పెట్టలేదని.. ఇప్పుడు ప్రమోషన్స్ కోసమే ఆ వీడియోను పోస్ట్ చేశాడని ఆరోపించింది. 2018 నుంచి విడిగా ఉంటున్నా.. మహ్మద్ షమీ, హసీన్ జహాన్ ఇప్పటి వరకు చట్టబద్ధంగా విడాకులు మాత్రం తీసుకోలేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇద్దరూ విడివిడిగా ఉంటున్నారు. షమీ ప్రతి నెలా హసీన్ జహాన్‌కు భరణం కింద ఒక లక్షా 30 వేల రూపాయలు చెల్లించాలని కోర్టు గతంలో తీర్పునిచ్చింది. ఇందులో 80 వేల రూపాయలు హసీన్ జహాన్ కుమార్తె పెంపకానికికాగా.. మిగిలిన రూ.50 వేలు హసీన్ జహాన్‌కు వ్యక్తిగత భరణం. గాయం కారణంగా గత ఏడాది నవంబరు నుంచి క్రికెట్‌కి మమ్మద్ షమీ దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉంటూ గాయం నుంచి ఇటీవల కోలుకుంటున్నట్లు కనిపించిన షమీ.. మళ్లీ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. అతని మోకాలి గాయం తిరగబెట్టినట్లు తెలుస్తోంది. దాంతో మరి కొన్నాళ్ల పాటు ఆటకి షమీ దూరం అయ్యే పరిస్థితి కనిపిస్తోంది.



# కీలక మ్యాచ్లో సీఎస్కే తడబడడంతో ధోని అలా చేశాడు

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని మైదానంలో ఎంత ప్రశాంతంగా ఉంటాడో ప్రత్యేకంగా అతని గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఎలాంటి పరిస్థితులలోనైనా తన భావోద్వేగాలను అస్సలు బయటపెట్టడు. జట్టు ఓడినా, గెలిచినా తన సంతోషాన్ని పంచుకోడు. దాంతోనే ధోనిని అందరూ మిస్టర్ కూల్ అని పిలుస్తూ ఉంటారు. అయితే ధోని కూడా తన భావోద్వేగాలను ప్రదర్శించేవాడని, తన కోపాన్ని అదుపు చేసుకోలేని ఘటనలు చాలా ఉన్నాయని అతనితో కలిసి ఆడిన కొంతమంది ఆటగాళ్లు ఒక్కో సందర్భంలో తాజాగా వెల్లడిస్తున్నారు. ధోని కోపంతో డ్రెస్సింగ్ రూమ్ వెలుపల ఉన్న స్క్రీన్ ను బద్దలు కొట్టాడని ఆ మ్యాచ్ కు కామెంటేటర్ గా ఉన్న భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ ఆకరి దశలో ఆర్సిబి, సిఎస్కే మధ్య జరిగిన మ్యాచ్ తో చివరి ప్లే ఆప్స్ బెర్తు ఖరారు అయింది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే చెన్నై ప్లే ఆప్స్ కు చేరుకునేది. కానీ కీలక మ్యాచ్లో సీఎస్కే తడబడిపోయింది. చివరి ఓవర్లో 18 పరుగులు చేస్తే చెన్నై నాకౌట్ కు వెళ్లే అవకాశాలు ఉండేవి. కానీ ఆర్సిబి బౌలర్ ఏడు పరుగులు ఇచ్చి ఎంఎస్ ధోని వికెట్ ను తీశాడు. ఈ మ్యాచ్లో సంచలన విజయంతో బెంగుళూరు ప్లేఆప్స్ కు చేరుకుంది. దీంతో ఆర్సిబి ఆటగాళ్లు సంబరంలో మునిగిపోయారు. చెన్నై ప్లేయర్లతో కరచాలనం చేసేందుకు కాస్త సమయాన్ని తీసుకున్నారు. అదే సమయంలో ధోని డ్రెస్సింగ్ రూమ్ వెలుపల ఉన్న స్క్రీన్ ను బద్దలు కొట్టాడని హర్భజన్ సింగ్ తాజాగా తెలిపారు. ఈ విషయం తెలియడంతో ధోని అభిమానులు ఏంటి ఎప్పుడు కూల్ గా ఉండే ధోనీకి ఇంత కోపం కూడా వస్తుందా అని కామెంట్లు చేస్తున్నారు.

# హిజాబ్ ధరించి గేమ్‌లో పాల్గొన్న క్రీడాకారిణి



**ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ గురువారం నుండి ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి మ్యాచ్ బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిచినా.. అభిమానుల కళ్లు మాత్రం స్కాటిష్ బౌలర్‌పైనే ఉండిపోయాయి. ఆ బౌలర్ హిజాబ్ ధరించి క్రికెట్ ఆడింది. మహిళల క్రికెట్‌లో ఇలాంటి దృశ్యం చాలా అరుదుగా కనిపిస్తుంది. స్కాట్లాండ్‌కు చెందిన 25 ఏళ్ల బౌలర్ అబ్తాహ మక్సూద్ తొలిసారి ప్రపంచకప్ ఆడుతుంది. ఆమె.. ఇతర ఆటగాళ్ళలాగా టోపీ పెట్టుకోదు, హిజాబ్ ధరిస్తుంది. తల, మెడ చుట్టూ చుట్టుకుని ఉంటుంది. అయితే.. దుబాయ్‌లో 37 డిగ్రీల వేడిలో కూడా, అబ్తాహ హిజాబ్‌లో బౌలింగ్ చేయడం గమనార్హం. ఈఎస్‌పిఎన్ క్రిక్‌ఇన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. హిజాబ్ తన గుర్తింపు అని, అందుకు గర్వపడుతున్నానని అబ్తాహ తెలిపింది. స్కూల్ డేస్ నుంచి హిజాబ్ ధరిస్తున్నట్లు చెప్పింది. అయితే హిజాబ్ ధరించి క్రికెట్ ఆడటం అంత ఈజీ కాదని పేర్కొంది. తన చిన్నప్పటి నుంచి హిజాబ్ ధరించిన ముస్లిం అథ్లెట్‌ను చూడలేదని.. హిజాబ్ ధరించి క్రికెట్ ఆడటానికి వచ్చినప్పుడు చాలా భయపడ్డానని చెప్పింది. కానీ, తాను ధైర్యం కోల్పోలేదని.. తాను కూడా హిజాబ్ ధరించి క్రికెట్ ఆడేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నానని తెలిపింది. హిజాబ్ ధరించిన యువతులు తనను చూడగలుగుతారు.. వారు కూడా ధైర్యం పొందుతారని చెప్పింది. అబ్తాహ క్రికెట్ ఆడటానికి ముందు.. హిజాబ్ ధరించి టైక్వాండో ఆడింది. ఆమె టైక్వాండోలో బ్లాక్ బెల్ట్. 2014లో ఈ క్రీడలో దేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఆ టోర్నీలో ఆమె స్కాట్లాండ్ జట్టు జెండా బేరర్ కూడా.**


GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024



# వార్ 2 సెట్ లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!


దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.

# సినీ నటుడు మోహన్‌రాజ్ కన్నుమూత



దక్షిణాదికి చెందిన ప్రముఖ సినీనటుడు మోహన్ రాజ్ (72) కన్నుమూశారు. తెలుగుతోపాటు మలయాళం, తమిళ, కన్నడ చిత్రాల్లోనూ ఆయన నటించి మెప్పించారు. గురువారం కేరళలోని తిరువనంతపురంలో తుదిశ్వాస విడిచారు. నటుడు, దర్శకుడు దినేశ్ పనికర్ ఈ విషయాన్ని తెలియజేశారు. మోహన్‌రాజ్‌కు భార్య ఉష, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మోహన్‌రాజ్ గత నాలుగు రోజులుగా తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్న మోహన్‌రాజ్‌ను వెంటిలేటర్ పై ఉంచారు. గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ తో బాధపడుతున్న మోహన్ రాజ్ కు ఇటీవల గుండెపోటు కూడా వచ్చింది. చికిత్స నిమిత్తం మోహన్‌రాజ్‌ను చెన్నైలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో కుటుంబసభ్యులు ఆయనను తిరువనంతపురంలోని కంజిరంకులం తీసుకువచ్చారు. అక్కడే మోహన్‌రాజ్ మృతి చెందారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ సినిమాల్లో మోహన్‌రాజ్ ఎక్కువగా విలన్ పాత్రలనే చేశారు. తెలుగులో లారీ డ్రైవర్, శివయ్య అసెంబ్లీ రౌడీ, సమరసింహారెడ్డి చెన్నకేశవ రెడ్డి, తదితర సినిమాల్లో విలన్ పాత్రల్లో కనిపించారు. మోహన్ రాజ్ దాదాపు 300లకుపైగా సినిమాల్లో నటించారు. మోహన్‌రాజ్ మృతి పట్ల కేరళ సీఎం పినరయి విజయన్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి సాజి చెరియన్ సంతాపం తెలిపారు. పలువురు సినీప్రముఖులు మోహన్‌రాజ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. కాగా, మోహన్‌రాజ్.. కిరిక్కాడాన్ జోస్ పేరుతో మలయాళంలో వందల చిత్రాల్లో నటించి మెప్పించారు. 1089లో సిబి మలయిల్ దర్శకత్వంలో వచ్చిన కిరీదామ్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఆఫీసర్‌గా పనిచేసే మోహన్ రాజ్.. సినిమాలపై మక్కువతో సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. మూన్నం మూర చిత్రంలో మోహన్‌రాజ్‌నటించారు. ఆ సినిమాలో మోహన్ రాజ్ నటనను చూసిన సిబిమలయిల్.. తన సినిమాలో విలన్ పాత్రకు ఎంపిక చేశారు. ఆయన అంచనాలను నిజం చేస్తూ తన నటనతో ఎంతో ఎత్తుకు ఎదిగారు మోహన్ రాజ్. ఆ తర్వాత మలయాళంతోపాటు తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. మోహన్ లాల్ నటించిన కిరీడమ్ చిత్రంలో కీరిక్కడన్ జోస్ గా విలన్ పాత్రలో కనిపించిన మోహన్ రాజ్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మూడు దశాబ్దాలపాటు ఆయన సినిమారంగంలో అనేక పాత్రలు పోషించి చెరగని ముద్ర వేశారు. కాగా, తెలుగులో మోహన్ రాజ్ నటించిన చివరి చిత్రం శివశంకర్. మోహన్ బాబు కథానాయకుడిగా రూపొందిన సినిమా ఇది.

# మొదలైన తలపతి విజయ్ ఆఖరి చిత్రం



తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్నచిత్రం 'తలపతి 69' ఈ చిత్రంలో తలపతి విజయ్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు హెచ్ వినోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పట్ల అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనడం విశేషం. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనుంది. అలాగే మలయాళ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మమతా బాయిజు కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటులు ప్రకాష్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ వంటి సీనియర్ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. విజయ్ మరియు అనిరుధ్ కాంబినేషన్ గతంలో పలు విజయాలను అందించినందున, ఈసారి మళ్లీ మాజిక్ చేసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'తలపతి 69' చిత్రం పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరగగా, ఇందులో విజయ్, హెచ్ వినోత్ మరియు మిగతా తారాగణం హాజరయ్యారు. ఈ చిత్రం విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. విజయ్ అభిమానులకు ఈ చిత్రం పండగలాంటిదిగా భావిస్తారు, మరియు ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని నమ్మకంగా భావిస్తున్నారు.



# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన హీరోయిన్ చిత్ర శుక్లా

టాలీవుడ్ స్టార్స్ చాలామంది ఇటీవల కాలంలో తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. నిన్న మొన్నటిదాకా వరుసగా టాలీవుడ్ లో పెళ్లి బాజాలు మోగగా, ఇప్పుడేమో వరుసగా పేరెంట్స్ అవుతూ వార్తల్లో నిలుస్తున్నారు పలువురు సెలబ్రిటీ కపుల్స్. తాజాగా తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ చిత్ర శుక్లా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా కరెక్ట్ గా తన పెళ్లి ముహూర్తానికి గుడ్ న్యూస్ అందింది అంటూ సోషల్ మీడియా వేదికగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. హీరోయిన్ చిత్రా శుక్లా సోషల్ మీడియా వేదికగా తను పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్న విషయాన్ని పోస్ట్ చేసింది. నాలుగు రోజుల క్రితమే అంటే సెప్టెంబర్ 30న రాత్రి 9:31 తనకు బిడ్డ పుట్టాడని వెల్లడించిన బ్యూటీ, ఇదే ముహూర్తానికి తమకు పెళ్లి జరిగిందని, ఇప్పుడు అదే ముహూర్తానికి బాబు పుట్టడంతో ఆ టైమ్ అనేది తనకు మరింత స్పెషల్ గా మారింది అంటూ ఇన్‌స్టాగ్రామ్ లో తన న్యూ బార్న్ బేబీ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలో అప్పుడే పుట్టిన చిత్రా శుక్లా వారసుడు చూడడానికి క్యూట్ గా ఉన్నాడు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ 2023 డిసెంబర్ లో వైభవ్ ఉపాధ్యాయ అనే పోలీసు అధికారిని పెళ్లాడింది. ఇప్పుడు మగ బిడ్డని ప్రసవించి, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ కొడుకు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అభిమానులు ఈ సెలబ్రిటీ కపుల్ పేరెంట్స్ గా మారినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా చిత్రా శుక్లా ఇండోర్ కు చెందిన అమ్మాయి. 2014 నుంచి ఈ బ్యూటీ సినిమాలు చేస్తూ వస్తోంది. బ్యాగ్రౌండ్ డాన్సర్ గా కెరీర్ ని మొదలు పెట్టిన ఈ హీరోయిన్ 2017లో రిలీజ్ అయిన 'మా అబ్బాయి' అనే తెలుగు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. పెద్దగా పాపులర్ కాకపోయినా చాలా వరకు సినిమాలలో నటించింది.

# షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది

దసరా తర్వాత మాస్ మహారాజా రవితేజ ధమాకా మొదలువుతందా? అంటే అవుననే తెలుస్తోంది. ఏంటి ధమాకా అంటే దసరా సందర్భంగా ఉండాలి గానీ...పండగ వెళ్లిన తర్వాత దసరా ఏంటి? అనుకుం టున్నారా? అయితే వివరాల్లోకి వె ళ్లాల్సిందే. రవితేజ కథనాయకుడిగా భాను భోగవరపు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అయితే యాక్షన్ సన్నివేశాల షూటింగ్ కారణంగా రవితేజ గాయపడటంతో తాత్కాలికంగా షూటింగ్ ఆపేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి రవితేజ విశ్రాంతి లోనే ఉన్నారు. ఇల్లు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఇంట్లోనే సమయాన్ని గడుపుతున్నారు. తాజాగా రవితేజ కోలుకోవడంతో మళ్లీ తిరిగి షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుందని సమాచారం. సుదీర్ఘంగా సాగే షెడ్యూల్ ఇది. ఇందులో కొన్ని యాక్షన్ సన్నివేశాలతో పాటు టాకీ పార్టు చిత్రీకరణ ఉంటుందని సమాచారం. అప్పటి నుంచి రవితేజ విశ్రాంతి లోనే ఉన్నారు. ఇల్లు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఇంట్లోనే సమయాన్ని గడుపుతున్నారు. తాజాగా రవితేజ కోలుకోవడంతో మళ్లీ తిరిగి షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుందని సమాచారం. సుదీర్ఘంగా సాగే షెడ్యూల్ ఇది. ఇందులో కొన్ని యాక్షన్ సన్నివేశాలతో పాటు టాకీ పార్టు చిత్రీకరణ ఉంటుందని సమాచారం. ప్రేక్షకాభిమానులకు మంచి కిక్కిచ్చే రవితేజ మార్క్ సన్నివేశాలు కొన్ని చిత్రీకరిస్తారుట. అనంతరం సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఇవ్వబోతున్నారుట. అది టీజర్ అవ్వొచ్చని గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. మరి అది టీజరా? లేక ఇంకేదైనా వినూత్నంగా ప్లాన్ చేస్తున్నారా? అన్నది తెలియాలి. ఇందులో రవితేజకు జోడీగా శ్రీలీల నటిస్తోంది. ఇద్దరి మధ్య వయసు వ్యత్యాసం ఉన్నా? కెమిస్ట్రీ సూపర్ అని ధమాకా చిత్రం ప్రూవ్ అయింది. అందుకే రాజా మరోసారి ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. పైగా ధమాకా మంచి విజయం సాధించిన చిత్రం. ఆ తర్వాత నటించిన చిత్రాలన్నీ ప్లాప్ అయ్యాయి. అలా రాజాకి శ్రీలీల ఎంట్రీ అన్నది చిన్న సెంటిమెంట్ గా కూడా కలిసొచ్చింది. ఇందులో రవితేజ ఆర్పీఎఫ్ అధికారి పాత్ర పోషిస్తున్నాడు. అన్ని పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written